770) నాట

ప॥ దొరతనములతోడ తొడపై శ్రీసతితోడ । కేరలీ బంతముల సుగ్రీవనారసింహము ॥

చ॥ నిక్కినకర్ణములతో నిట్టచూపుగుండ్లతోడ । మిక్కుటమైనపెద్దమీసాలతో ।
వెక్కసపునోరితోడ వెలయుబుగ్గలతోడ । క్రిక్కిరిసి నవ్వుల సుగ్రీవనారసింహము ॥

చ॥ చల్లునూరుపులతోడ సంకుజక్రములతోడ । మొల్లమైన సహస్రకరములతోడ ।

************************************************************************************************



************************************************************************************************

తెల్లనిమేనితోడ దిండైనపిరుదుతోడ । కెల్లురేగీ గరుణ సుగ్రీవనారసింహము ॥

చ॥ విరులపాదాలతోడ వెలయుసొమ్ములతోడ । తిరమైనకోటి సూర్యతేజముతోడ ।
విరులదండలతోడ వేడుక శ్రీవేంకట- । గిరిమీద వెలసె సుగ్రీవనారసింహము ॥